# పర్వతగిరి గురుకుల పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు





**పర్వతగిరి/ఫిబ్రవరి 28(జర్నలిస్టు వార్త):** పర్వతగిరి మండల కేంద్రంలో సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల,కళాశాల లో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులచే సైన్స్ ఎగ్జిబిషన్ ని శుక్రవారం ప్రిన్సిపల్ పి. అపర్ణ ప్రారంభించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గురుకులాలకు అందిస్తున్న స్వచ్ఛమైన రుచికరమైన భోజనం చక్కటి ఆహ్లదకరమైన వాతావరణంలో విద్యార్థులు విద్య పట్ల ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. ప్రైవేట్ అండ్ కార్పొరేటు స్థాయిలో పోటీపడి విద్యను అందిస్తున్న ఈ విద్యాసంస్థలలో విద్యార్థులు ఉన్నంత శిఖరాలకు చేరేలా మా ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం చే అనునిత్యం పిల్లలకు విద్య అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని తెలిపారు.పాఠశాల స్థాయిలో ఇటువంటి సైన్స్ సంబంధిత ప్రదర్శనలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక,సమాజానికి



అవసరమయ్యే కొత్తతరం ఆలోచనలు అందుతాయన్నారు. తద్వారా మానవజాతి మనుగడకు మెరుగైన, సౌకర్యవంతమైన విధానాలను కనిపెట్టవచ్చని తెలిపారు.ఎందరో శాస్త్రవేత్తల కృషి ఫలితంగా నేడు అనేక రంగాలలో మనం అత్యంత సౌకర్యవంతమైన సేవలను పొందుతున్నామని తెలిపారు. సైన్స్ ఫెయిర్ లో ప్రముఖంగా అంతరిక్ష నమూనా ,భవిష్యత్తు రాకెట్ ప్రయోగాలు, సోలార్ ద్వారా పొందగలిగే సేవలు ,గ్లోబల్ వార్మింగ్ ,థర్మల్ విద్యుత్ ప్రాజెక్ట్స్ , హైడ్రోజన్ ద్వారా నడిచే యంత్రాలు , రోబోట్స్ ఇలా అనేక రకమైన ప్రదర్శనలు చేయడం జరిగిందన్నారు.సైన్స్ డే సందర్భంగా విద్యార్థుల్లో సైన్స్ ఎగ్జిబిషన్ తయారు చేసిన వారిలో ప్రథమ స్థానంలో నిలిచిన ఆరుగురికి ప్రిన్సిపల్ ప్రైజ్ మనీ అందజేశారు. అనంతరం పేరెంట్స్ కమిటీ వైస్ చైర్మన్ వేల్పుల కుమారస్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వసతి సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నంత విద్యను అభ్యసించాలని తల్లిదండ్రుల కలలను నిజం చేయాలని విద్యార్థుల కు సూచించారు. సైన్స్ డే సందర్భంగా విద్యార్థులకు సొంత ఖర్చులతో ప్రథమ ప్రతిభ చూపిన ఆరుగురు విద్యార్థులకి ఆరు పెన్ పౌచులు, ఎగ్జిబిషన్ లో పాల్గొన్న విద్యార్థులకు 90 పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ జోష్ణ. వైస్ ప్రిన్సిపల్ స్వాతి. ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం పేరెంట్స్ కమిటీ సభ్యులు మహంకాళి యాదగిరి కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.